RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 329- పేజీలు : 8- వెల : రూ : 3- శుక్రవారం19 , ఏప్రిల్ 2024

## రష్యా సహాయంతో భారత్ రూ.2 లక్షల కోట్లు



ఇంటర్ డెస్క్ : రష్యా, భారత్ మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నప్పుడు, రష్యాపై అనేక ఆంక్షలు విధించినప్పుడు రెండు దేశాలు ఒకరికొకరు చాలా సహాయపడ్డాయి. దీని వల్ల భారతదేశం రూ. 2 లక్షల కోట్లకు పైగా ప్రయోజనం పొందింది. చౌక ముడి చమురు కారణంగా రష్యా నుండి భారతదేశం ప్రయోజనం పొందింది. అంటే భారతదేశం ముడి చమురు దిగుమతి బిల్లులో 16 శాతం క్షీణతను చూసింది.

## రానున్న రోజులు మనవే- కేసీఆర్



హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ :బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 104 మంది బీఆర్ఎస్ ఎంఎల్ఏ లు ఉన్నప్పుడే.. బీజేపీ వాళ్లు ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేశారు.. 64 మంది ఎంఎల్ఏ లు ఉన్న కాంగ్రెస్‌ను బతకనిస్తారా..? బి ఆర్ ఎస్ నుంచికాంగ్రెస్‌లోకి వెళ్లినవాళ్లు బాధపడుతున్నారు.. అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో అంతా బీజేపీ కథ నడుస్తోందని..ఆ పార్టీలోకి వెళ్లిన ఓ సీనియర్ నేత వాపోయారన్నారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకుని రమ్మంటారా అని.. సీనియర్ నేత నాతో అన్నారు, వద్దని తానే చెప్పానని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ కాలంనాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు.. రానున్న రోజులు మనవే అంటూ కేసీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు హాజరయ్యారు. అభ్యర్థులకు బీఫామ్స్‌తోపాటు ప్రచార ఖర్చుల కింద ఒక్కొక్కరికీ 95లక్షల రూపాయల చెక్‌ను కేసీఆర్ అందించారు. ఈ క్రమంలో కేసీఆర్ పలు వ్యాఖ్యలు చేశారు.కవిత అరెస్టుపై కేసీఆర్ ఏమన్నారంటే..?ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కూడా కేసీఆర్ స్పందించారు. కవిత అరెస్ట్ ముమ్మాటికి అక్రమ అరెస్ట్ .. తప్పు చేసినట్టుగా ఆధారాలు చూపించలేదన్నారు. బీఎల్ సంతోష్‌పై కేసు పెట్టినందుకే కవిత ను జైలుకి పంపించారంటూ కేసీఆర్ చెప్పారు.కేసీఆర్ బస్సు యాత్ర..కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందని.. రాబోయే రోజులు ముమ్మాటికీ మనవేనంటూ కేసీఆర్ నేతలతో పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తామే గెలుస్తామని.. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉందంటూ పేర్కొన్నారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ కూడా ఇవాళ ఖరారు చేస్తామని తెలిపారు

## హై లైట్స్

### కెటి ఆర్ ను కలిసిన పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



పీర్జాదిగూడ -వాస్తవ తెలంగాణ : పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి గెలుపుకై చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించి దిశా నిర్దేశం చేయడం జరిగింది.

### గంగుల వారి చెరువు పల్లె లో తెలుగుదేశం ఇంటింటా ఎన్నికల ప్రచారం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి మండలంలోని గంగుల వారి చెరువు పల్లె లో టిడిపి జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరిస్తూ ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### కవిత అరెస్టుపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ - వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికీ అక్రమం అని పార్టీ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే కవితను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి కూల్చేందుకు బీఎల్ సంతోష్ ప్రయత్నించాడని కేసీఆర్ తెలిపారు. బీఎల్ సంతోష్‌పై కేసు నమోదు చేసి ఆయనకు నోటీసులు పంపామని కేసీఆర్ గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారని తెలిపారు. ఈ క్రమంలోనే దుర్మార్గుడైన మోదీ.. బీఆర్ఎస్‌పై కక్ష కట్టారు. కవితపై ఎలాంటి కేసు లేదు.. కక్ష కట్టి అరెస్టు చేశారు. అందుకే కవితను కుట్రపూరితంగా మనీలాండరింగ్ కేసులో ఇరికించారని కేసీఆర్ స్పష్టం చేశారు.

## నేనునా్న భయపడకండి..

### అంబులెన్స్‌లో వచ్చిన పేషెంట్‌ను కలిసిన జగన్.. సాయం చేయాలని కోరగా..



సీఎం జగన్‌ను హత్య చేసేందుకే దాడి..
రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు

అమరావతి - వాస్తవ తెలంగాణ :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన రాయి దాడి తీవ్ర సంచలనంగా మారింది. ఇప్పటికే రాజకీయంగా అధికార, ప్రతిపక్షాల మధ్య ఈ రాయి దాడి ఘటన తీవ్ర మాటల యుద్ధానికి దారి తీయగా.. తాజాగా పోలీసులు ఈ కేసుకు సంబంధించి పోలీసులు రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఇక ఈ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని చంపేందుకు నిందితులు కుట్ర చేశారని.. అందులో భాగంగానే రాయితో దాడి చేశారని పేర్కొన్నారు. రాయి దాడి ఘటనపై వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.వైఎస్సార్‌సీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని చంపేందుకే నిందితులు రాయి విసిరారని వెల్లంపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. నేరం తీవ్రతను బట్టి దీన్ని హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇక రాయి దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించామని.. 12 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. అంతే కాకుండా సీసీ ఫుటేజీలు, వీడియోగ్రాఫ్ సేకరించి పరిశీలించినట్లు తెలిపారు. ఈ నెల 17 వ తేదీన తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు.. విజయవాడలోని సింగ్‌నగర్ వడ్డెర కాలనీకి చెందిన వేముల సతీశ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## 14 ఏళ్లు సీఎంగా చంద్రబాబు బందరుకు ఏం చేశారు'- పేర్ని నాని



అమరావతి - వాస్తవ తెలంగాణ : తనను బూతుల నాని అని చంద్రబాబు విమర్శిస్తున్నారంటూ పేర్ని నాని అన్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. విజయవాడ వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. తాను పవన్‌ని, బాబుని ఎప్పుడైనా బూతులు తిట్టానా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీరే సీఎం జగన్‌ని ఇష్టమొచ్చినట్లు, పచ్చిగా తిడతారని టీడీపీ, జనసేన అధినేతలను ఉద్దేశించి అన్నారు. వయసు పెరిగింది గానీ, ఏ మాట్లాడాలో బాబుకి తెలియదంటూ చురకలు అంటించారు. మీ తీరుని ప్రశ్నిస్తే తాను బూతుల నానినా అని ప్రశ్నించారు. తన కొడుకు కృష్ణమూర్తిపై గంజాయి నిందలు మోపుతారా అని మండిపడ్డారు. టీడీపీ నేతల తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తన కుమారుడు ప్రజలకు సేవ చేశాడని చెప్పారు. చంద్రబాబు విషపు మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు బందరుకు ఏం చేశారని అడిగారు. బందరుకు పూర్వవైభవం రావడానికి కారణం పేర్ని నాని అని కితాబిచ్చారు. కృష్ణా వర్శిటీ, పాలిటెక్నిక్ కాలేజీలు నిర్మించామని తెలిపారు. పోర్టు పనులు శరవేగంగా జరిగేలా చూస్తున్నామన్నారు. 26 వేల మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలిచ్చామని తెలిపారు. బాబు హయాంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజు బందరుకు జిల్లా కలెక్టర్లు కూడా వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. అలాంటిది కృష్ణా జిల్లాను ఎన్టీఆర్ జిల్లాగా మార్చి బందరు పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను తీసుకొచ్చి పూర్వవైభవం తెచ్చింది వైఎస్ జగన్ అని కీర్తించారు. సీఎం జగన్ ఎప్పుడూ చంద్రబాబు వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడలేదని.. కావాలంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కేవలం రాజకీయ పరంగా, విధాన పరమైన నిర్ణయాల్లో విమర్శించారే తప్ప వ్యక్తిత్వ హననం చేయలేదని చెప్పారు. గడిచిన ఐదేళ్ల కాలంలో మచిలీపట్నానికి ఏం చేశానో దమ్ముగా చెప్పే ధైర్యం తనకు ఉందని తెలిపారు. దశాబ్దాలుగా కాదు శతాబ్ధాలుగా మచిలీపట్నం వైభవానికి ఉన్న మసకను తొలగింది కేవలం సీఎం జగన్ అని దమ్ముగా చెప్పగలనన్నారు.

## జననాయకుడికి అడుగడుగునా జన నీరాజనం..




అమరావతి - వాస్తవ తెలంగాణ :జననాయకుడికి అడుగడుగునా జన నీరాజనం.. మండుటెండను సైతం లెక్క చేయకుండా అపూర్వ స్వాగతం లభిస్తోంది. మేమంతా సిద్ధం బస్సు యాత్ర 17వ రోజు కూడా విశేష స్పందన లభిస్తోంది. ప్రస్తుతం కడియపులంకకు సీఎం జగన్ యాత్ర చేరుకుంది. ఉదయం తేతలి దగ్గర మొదలైన యాత్ర.. తణుకు, రావులపాలెం మీదుగా కొనసాగుతోంది. రావులపాలెంలో సీఎం జగన్‌కు అమితాదరణ లభించింది. కిలోమీటర్ల కొద్దీ వీరాభిమానులు బస్ యాత్రలో పాల్గొన్నారు. భారీగా జనం పోటెత్తడంతో జాతీయ రహదారి పూర్తిగా కిక్కిరిసిపోయింది. తండోపతండాలుగా తరలివస్తున్న అభిమానులను పలకరిస్తూ సీఎం జగన్ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో మడికి గ్రామంలో అంబులెన్స్‌లో వచ్చిన ఓ పేషెంట్‌ను సీఎం జగన్ కలిశారు. సహాయం కావాలని సీఎంని ఆ పేషెంట్ బంధువులు కోరారు. అవసరమైన సహాయం అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ప్రమాదంలో గాయపడి ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని.. మరింత సహాయం కావాలని బాధితులు సీఎంను కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించి సాయం చేస్తానని హామీ ఇచ్చారు.కాసేపట్లో మోరంపూడి జంక్షన్ దగ్గరకు సీఎం జగన్ యాత్ర చేరుకుంటుంది. తాడితోట జంక్షన్, రాజానగరం మీదుగా ఈ యాత్ర రాత్రికి %ూ% రాజపురం చేరుతుంది.

కొక్కొ రో కో... మేలుకో...
సుదినం
తెలుగు దిన పత్రిక
అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# ఎన్నికల వేళ... బి ఆర్ ఎస్ కు షాక్

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి రాజీనామా



- రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరిక

ఉప్పల్, ఏప్రిల్ 18 ( వాస్తవ తెలంగాణ ):లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి రాజీనామా చేశారు.పార్టీ అధినేత కేసీఆర్ కు రాజీనామా లేఖను పంపించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి, మాజీ కార్పొరేటర్ భేతి స్వప్న, అనుచరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం భేతి శుభాష్ రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఉదయం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ సమక్షంలో సుభాష్ రెడ్డి బీజేపీ కండువా కప్పుకున్నారు. మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ ఇవాళ నామినేషన్ వేశారు. నామినేషన్ మీటింగ్ కు కేంద్ర మంత్రులు హరిదీప్ సింగ్ పూరి, కిషన్ రెడ్డి హాజరయ్యారు. వారందరి సమక్షంలో సుభాష్ రెడ్డి బీజేపీలో చేరారు.కేసీఆర్ కు రాసిన రాజీనామా లేఖలో భేతి సుభాష్ రెడ్డి కీలక విషయాలు ప్రస్తావించారు. లోక్ సభ ఎన్నికల్లో ఈటలకు మద్దతు ఇవ్వనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.. మీ ఆశయాల మేరకు పార్టీ అభివృద్ధికి పాటుపడ్డానని తెలిపారు. నామీద ఎలాంటి మచ్చలేకున్నా పార్టీలో కొత్తగా చేరిన బండారు లక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేను చేశారు. కనీసం వారికి టికెట్ ఇచ్చేముందు నాకు మాటమాత్రమైనా చెప్పలేదు. అయినా మీ మాటను శిరసా వహిస్తూ వారి గెలుపుకోసం కృషి చేశాను. మొన్న మళ్లీ మల్కాజిగిరి ఎంపీ టికెట్ ను రాగిడి లక్ష్మారెడ్డికి పార్టీలో చర్చలేకుండా ఇచ్చారు. కానీ, బీజేపీలో తోటి ఉద్యమ సహచరుడు ఈటల రాజేందర్ కు టికెట్ ఇచ్చారు. పార్టీ ఇచ్చిన అవకాశవాద ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కంటే బీజేపీ టికెట్ ఇచ్చిన మా ఉద్యమ సహచరుడు ఈటల రాజేందర్ ను గెలిపించాలనుకుంటున్నాను. ఈ నేపథ్యంలోనే పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను అని సుభాష్ రెడ్డి పేర్కొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి ని గెలిపించిన విధంగానే నన్ను ఆశీర్వదించండి- రాగిడి లక్ష్మారెడ్డి







రామంతపూర్, ఏప్రిల్ 18 (వాస్తవ తెలంగాణ ):మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎన్నికల ఇంచార్జ్ జహంగీర్ పాష లు పాల్గొన్నారు. ఈ సందర్భంగామల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి ని కార్యకర్తలు అందరూ కలిసి గెలిపించారు నన్ను కూడా ఆదరించి నన్ను కూడా గెలిపించవలసిందిగా రామంతపూర్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు,బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన వ్యక్తి కెసిఆర్ అని పేర్కొన్నారు. రామంతాపూర్ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని రాగిడి లక్ష్మారెడ్డి అభ్యర్థించారు. ఈటల రాజేందర్ ,సునీత లక్ష్మారెడ్డి మీకేం ఉందని మల్కాజిగిరిలో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు , సభాధ్యక్షులు, ముస్తాక్ డివిజన్ అధ్యక్షులు, ప్రభాకర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, సంపత్ రావు,శ్రీకాంత్ గౌడ్,జానకి,జంగయ్య,సంధ్య,లక్ష్మి, మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి ప్రజలారా ఆగం కాకండి ఒక్కసారి అవకాశం ఇవ్వండి- రాగిడి లక్ష్మారెడ్డి







ఉప్పల్, ఏప్రిల్ 18( తెలుగుతేజం ): మల్కాజ్గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం లో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి , ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాష లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజిగిరి లో ఓటు హక్కు లేదన్నారు. కాంగ్రెస్,బిజెపి అభ్యర్థులు హెలికాప్టర్లో వచ్చి హాయ్ హాయ్ అని చెప్పి బాయ్ బాయ్ అని వెళ్లేవాళ్లు నేను మీ అందరికీ అందుబాటులో ఉంటా మీ బస్తీలోనే ఉంటా మీ బాధలు తీరుస్తానని వెల్లడించారు.మల్కాజ్గిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి మల్కాజ్గిరి ని అభివృద్ధి చేసి చూపిస్తా మీ అందరికీ అందుబాటులో ఉ ంటానని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో ఉండే రాగిణి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటే మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి సాధిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పసుల ప్రభాకర్ రెడ్డి, హబ్సిగూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి ,లక్ష్మినారాయణ,యాదగిరి మాజీ కౌన్సిలర్,కైలాషపతి గౌడ్,మనోహర్,బుచ్చిరెడ్డి, కాలేరు జై నవీన్, మహిళ అధ్యక్షులు యాదమ్మ,లింగయ్య నాయక్,రవీందర్ రెడ్డి,యాకాంత్ రావు,అబ్బు మైనార్టీ సెల్ ప్రెసిడెంట్,చంద్రశేఖర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు,నరేందర్ ఏస్టీ సెల్ అధ్యక్షులు,వీరేందర్, రాజు శ్యామ్ సుందర్, సురేందర్,గణేష్, దినేష్, బీ వెంకటయ్య ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ నామినేషన్ కు తరలిన బిజెపి నేతలు







చిలుకానగర్, ఏప్రిల్ 18( తెలుగుతేజం )మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆదేశానుసారం గురువారం బిజెపి చిలుకా నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సంఘీ స్వామి యాదవ్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ గెలుపును ఎవరు ఆపలేరని, గత పది సంవత్సరాలుగా ప్రధానమంత్రి మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఈటెల గెలుపుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఈటెల రాజేందర్ ప్రజలకు అండగా నిలబడ్డ ఏకైక నేత అని ఆయన పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు పాల్వంచ విటల్, శామీర్పేట చంద్రయ్య, ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గ కృష్ణ , బిజెపి సీనియర్ నాయకులు మహిళా మోర్చా నాయకులు ప్రభావతి, ఐలేశ్వరి, మమత భారీగా తరలి వెళ్లి ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నేతల ప్రచారం





చర్లపల్లి, ఏప్రిల్ 18 ( వాస్తవ తెలంగాణ):చర్లపల్లి డివిజన్ పద్మశాలి టౌన్ షిప్, ఎన్ ఆర్ బ్యాట్మింటన్ కోర్ట్ లో మార్నింగ్ వాకర్స్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించాలని చర్లపల్లి డివిజన్ ,ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత రెడ్డి తనయ పట్నం మనీషా రెడ్డి ,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ,సీతారాం రెడ్డి ,రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ గారు ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,పోచయ్య ,నాగిళ్ల బల్ రెడ్డి ,గోపాల్ యాదవ్ ,శ్రీకాంత్ రెడ్డి ,పెద్ది నాగరాజ్ ,పెద్ది సీను ,లింగంనాయక్ ,అల్లూరయ్య ,నర్సింహ ,లింగం ,శివ ,ముస్తాక్ ,వెంకటేష్ పాల్గొన్నారు.

# ఈటెల నామినేషన్ కు తరలిన హబ్సిగూడ బిజెపి నేతలు





హబ్సిగూడ, ఏప్రిల్ 18( వాస్తవ తెలంగాణ ):భారతీయ జనతా పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ సందర్భంగా హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో భారీ కార్ ర్యాలీతో బయలుదేరి ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఉదయగిరిలో ట్రాఫిక్ ఆంక్షలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : నామినేషన్ స్వీకరణ నేటి నుంచి 25వ తేదీ వరకు జరగనుంది ఈ క్రమంలో ఉదయగిరిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు ఎస్సై మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు ప్రజలు సహకరించాలని కోరారు

# ఉదయగిరి లో రూ 1.50 లక్షలు స్వాధీనం



ఉదయగిరి - వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని ఎర్రబెల్లి గడ్డ వద్ద బుధవారం రాత్రి ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారి ఇత్తడి నారాయణ వాహనాలు తనిఖీ చేశారు ఓ బైక్ లో తీసుకెళ్తున్న రూ 1.50 లక్షలు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు ఇంద్రసేనారెడ్డికి అప్పగించారు నగదు తీసుకెళ్తున్న మొత్తం శెట్టి కేశవరావు పై కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో ఫ్లేయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఫోటోగ్రాఫర్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరిలో ఎన్నికల నోటీస్ విడుదల



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల భాగంగా ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ నోటీసు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25 తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల మధ్య నామినేషన్ పత్రాలు సమర్పించాలని కోరారు

# ఉదయగిరిలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా



**ఐదవ రోజు ఉదయగిరి పట్టణము నందు అల్లూరి రామిరెడ్డి హై స్కూల్ నందు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు**


**అగ్నిమాపక శాఖ అధికారులు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో**

**అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన**

**ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :**

మండల కేంద్రమైన ఉదయగిరి ఐదవ రోజు అల్లూరి రామిరెడ్డి ప్రభుత్వ హైస్కూల్ నందు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు సిబ్బందికి భద్రతను నిర్ధారించండి దేశ నిర్మాణానికి సహకరించండి అంటూ ఐదవ రోజు వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా 112 కి సమాచారం అందించాలని అన్నారు అగ్ని ప్రమాదాలు గ్యాస్ లీక్ వల్ల గాని బాణాసంచా కాల్చినప్పుడు గాని రెగ్యులేటర్ లో ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు గాని ప్రమాదాలు జరుగుతాయని అన్నారు అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు వాటి చర్యలు ఎలా అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డివాములుగా వేయండి గడ్డివాములు నుండి నివాసములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించవలెను గుడిసెకు గుడిసెకు మధ్యన కనీస దూరం పాటించవలెను బహిరంగ మంటలను అనుమతించరాదు దీనివలన నిప్పురవ్వలు గాలిలో ఎగిరి అగ్ని ప్రమాదాలకు కారణమగును అందుబాటులో తగినంత నీటిని బిందెలతో గాని కడవలతో గాని నిలువ చేస్తూ కొనవలెను వంట పొయ్యి దగ్గరగా వంట చెరుకు నిలువ ఉంచరాదు వంట పొయ్యిని ఉపయోగించిన తర్వాత నుసి బొగ్గుని పూర్తిగా ఆర్పకుండా చెత్తకుప్పలలో పారవేయరాదు దీని వలన తిరిగి మంటలు ఏర్పడి అగ్ని ప్రమాదాలు జరుగుటకు అవకాశం కలదు పూరి గుడిసెలు ఇళ్లల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో ఉపయోగించాలి గడ్డివాములకు దగ్గరగా ఎటువంటి అద్దం ముక్కలను ఉంచరాదు పడవేయరాదు గుడిసెల్లో ఎలక్ట్రికల్ వైర్ల యొక్క జాయింట్లు ఉండరాదు మరియు ఒక ప్లగ్గుతో ఎక్కువ కనెక్షన్లు ఇవ్వరాదు ఎలక్ట్రికల్ విడి వైర్లను సాకెట్ లో పెట్టరాదు కచ్చితంగా ప్లగ్గులను ఉపయోగించవలెను విద్యుత్ తీగల కు దగ్గరలో కింద గడ్డివాములను వేయరాదు ఈ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోఎల్ ఎఫ్ ఎర్రయ్య అశోక్ మరియుఅగ్నిమాపక సిబ్బంది మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం



-అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి

-ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి

-ప్రారంభం రోజు నామినేషన్లు నిల్

-నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్

గూడూరు , వాస్తవ తెలంగాణ: జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తుతో సర్వం సిద్ధం చేశామని గూడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూరాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

# వైసిపి ఓటు వేసి

## కరణం వెంకటేష్ గెలిపించుకుందాం



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: వేటపాలెం మండలం కొత్తపేటలో ఎన్నికల ప్రచార%శీ% చీరాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ కి మద్దతుగా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయవసిందిగా గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన కరణం గీతా , గోరంట్ల సుధరాణి వడ్లపట్ల శాంతిప్రియ(లల్లెమ్మ).. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,కో ఆప్షన్ షేక్ కబీర్,రామకృష్ణ శర్మ,%గా%.వెంకటేశ్వర రెడ్డి,%గా%.అబ్దుల్,రాజు,జుబిల్,తోట శంకర్,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి,జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, మైనారిటీ సెల్ షేక్ మస్తాన్,అమర్తపూడి రమాదేవి,వాసిమల్ల బ్రదర్స్,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ కు మద్దతు తెలిపిన మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు.





ఆలూరు ఏప్రిల్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారంరోజు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి ఆయనకు తమ సంపూర్ణ మద్దతు తెలపడం కొరకు కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముత్యాల గాదినంగా మాదిగ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ మద్దతు తెలిపిన విషయం తెలిసినదే, ఇందులో భాగంగా ఆలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కలసి వీరభద్ర గౌడ్ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ప్రతి గ్రామంలో దళితులను తట్టి లేపి కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను మాదిగలకు అన్ని రకాల మోసం చేశారని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ లో చైర్మన్ ఉంటాడు గానీ అక్కడ పైసా నిధులు ఉండవు దళితుల నిధులని తమ సొంత పథకాలకు మళ్లించి దళితులను మాదిగలను మోసం చేశారు అలాంటివారికి ఓటు వేసి మరి మేము మోసపోవాలా అని ఆలోచన చేసి వైసిపి ప్రభుత్వానికి పట్టం కడితే దళితుల మోసపోక తప్పదు కావున కూటమి అభ్యర్థికి మా మద్దతు తెలపాలని మేము నిర్ణయించుకున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణ లో భాగంగా తూతూ మంత్రంగా అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంలో బిల్లు పాస్ కాకుండా పెండింగ్ పెట్టించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. కావున మాదిగ బిడ్డలైన ప్రతి ఒక్కరూ ఈ విషయాలను గుర్తించి సైకిల్ గుర్తుపై తమ రెండు ఓట్లను వేసి వేయించి అఖండ మెజార్టీతో మనకు న్యాయం చేసే కూటమి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని అదేవిధంగా అత్యధిక మెజార్టీతో అభ్యర్థిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకుడు ముత్యాల గాదలింగ మాదిగ, హాలహర్వి మండల్ నాయకుడు ఉచ్చు రంగ మాదిగ, గంగాధర్ మాదిగ, హొలగుంద పకీరప్ప మాదిగ, శేషగిరి మాదిగ, చిప్పగిరి శివరాజ్ కుమార్ మాదిగ, శివ మాదిగ, ఆస్పరి మండలం నుండి రామాంజనేయులు మాదిగ, పెద్ద సంజప్ప మాదిగ, ఆలూరు నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, మల్లి ,బిలేహాళ్ మల్లయ్య, మరియు ఆలూరు తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడ్ ను గెలిపించుకుందాం మన సమస్యలను పరిష్కరించుకుందాం.

## మాదాసి మాదారి కురవ సంఘాల నాయకులు.



ఆలూరు ఏప్రిల్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నేడు అనగా 19.04.2024న మధ్యాహ్నం 3 గంటలకు ఆలూరు నియోజకవర్గ కేంద్రం ఆలూరు పట్టణంలోని బస్టాండ్ సర్కిల్ నందు ప్రజాగళం భహిరంగ సభ లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం మాదాసి కురువ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆలూరు టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ గారికి గత 50 సంవత్సరాల నుంచి మా కులానికి కుల సర్టిఫికెట్స్ ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని కుల సర్టిఫికెట్ జారీ విషయంలో ఉన్న అడ్డంకులను తొలగించి మాకు కుల సర్టిఫికెట్స్ జారీ చేయాలని ఈ విషయాన్ని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని మదాసి కురువ సంఘం ఆలూరు కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా వీరభద్ర గౌడ్ గారి ప్రతిస్పందిస్తూ కచ్చితంగా నాకు ఈ విషయం పైన అవగాహన ఉందని రేపు జరిగే ఎలక్షన్లో మా ప్రభుత్వం వస్తే నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు నాయుడు దగ్గర మాట్లాడి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు మండల నాయకులు పాల్గొన్నారు

# న్యాయం జరగడంలో ఆలస్యమవ్వొచ్చేమో గానీ న్యాయం మాత్రం గెలుస్తుంది



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: రాజ్యాంగ స్ఫూర్తి, రాజ్యాంగ రచనలు, అంబేద్కర్ ఆలోచనలతో నేడు దళితులకు న్యాయం జరిగింది 1996లో ఐదుగురు దళితులను శిరోముండనం చేసి త్రిమూర్తులు అవమానించారు.. దళిత ద్రోహులకు ఆశ్రయం ఇస్తున్న వ్యక్తి జగన్ రెడ్డి తోట త్రిమూర్తులుకు 18 నెలల జైలు శిక్ష పడటం హర్షణీయం న్యాయమే గెలుస్తుందనడానికి ఈ తీర్పే నిదర్శనం చీరాల నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుద వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులకు విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జైలు శిక్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ విషయంపై నందిగామ నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరా సౌమ్య కీలక వ్యాఖ్యలు చేశారు. 1996లో నేరం చేసిన తో త్రిమూర్తులకు నేడు శిక్ష పడిందని చెప్పారు. వైఎస్ఆర్సీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువు అయ్యిందన్నారు. ?జగన మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారని మండిపడ్డారు. 'నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు దళితుడిని చంపి అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్ ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగుగంటలపాటు చిత్రహింసలు పెట్టారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారని ఈసందర్భంగా గుర్తుచేసారు. ముఖ్యమంత్రి జగన్ కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం






పీర్జాదిగూడ - వాస్తవ తెలంగాణ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ త్రిశేశ్వర్ రావు ఆధ్వర్యంలో 'సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రాం' ( ఎస్ వి ఈ ఈ పీ -2024 )పై ఆర్ పి స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ అధికారులకు, మెప్మా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూమాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం లాంటిదని, ఓటు కలిగివున్న వారే ప్రజాస్వామ్యంలో రాజులు, రాణులు అన్నారు. ఓటును తప్పకుండా కలిగి ఉండాలని, అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోని ఎన్నికల లో భాగస్వాములయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగర పరిధిలోని పర్వతాపూర్ డబుల్ బెడ్రూమ్ సముదాయాల వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో మెప్మా అనిల్, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ప్రజల అభివృద్ధే నా లక్ష్యం






## అల్ తెలుగు ప్రజా పార్టీ నాయకులు కటికల శివ భాగ్యారావు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: బాపట్ల జిల్లా, బాపట్ల: నియోజకవర్గం రూపు రేఖలు మార్చేందుకు ఉన్నత విద్యావంతులు,పేదల పక్షపాతి, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్నేహ గ్రూపు అధినేత, ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు గురువారం తన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను తహశీల్దార్ కు అందజేశారు.ముందుగా నియోజక వర్గంలోని నాయకులు,కార్యకర్తలతో సుమారు 700 మందికి పైగా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి ఊరేగింపుతో అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి బయలుదేరి ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు చేరి మొట్టమొదటి నామినేషన్ వేసినారు. ఈ సందర్భంగా కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ.... ప్రజల ఆశీస్సులతో ఈ రోజు నామినేషన్ వేయడం జరిగినదని అన్నారు. బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపించాలన్నదే నా ధ్యేయమని అన్నారు.మేము గెలిస్తే అవినీతి రహిత పాలన అందిస్తామని, ఎప్పటి నుండో ఉన్న పార్టీలు ఏదో ఒక విధంగా ప్రజలను మబ్బి పెట్టి ప్రజల ఆస్తులను, వారి జీవన ఉపాధిని దెబ్బతీస్తున్నారని అన్నారు. ప్రజలు దీన్ని గమనించాలని అన్నారు. మా ఆల్ తెలుగు ప్రజా పార్టీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబాన్ని లక్షాధికారిని చేయడం మా పార్టీ లక్ష్యమని అన్నారు.బాపట్ల నియోజక వర్గంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఉన్నత సాయికి తీసుకొస్తామని, భూమి లేని ప్రతి కుటుంబానికి భూమిని ఇస్తామని అన్నారు. ఆదాయ వనరులు ఎలా పెంచుకోవాలో ప్రణాళికలును వేస్తామని అన్నారు. వ్యవసాయ,వ్యాపార అభివృద్ధికి పదివేల నుండి పది లక్షల వరకు పావలా వడ్డీకే రుణం ఇచ్చి ఆదాయం పెంచుకునే సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగము అనే పదం వినిపించకుండా చదువు కున్న ప్రతి విద్యార్థికి టెక్నికల్ గా సపోర్ట్ చేసి వారికి కావాల్సిన శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగం వచ్చే విధంగా పరిశ్రమలను మన నియోజకవర్గానికి తీసుకొస్తామని అన్నారు. అదేవిధంగా రైతులందరికీ పంట పండించుకోవడానికి కావాల్సిన పెట్టుబడులను బ్యాంకుల వద్ద పావలా వడ్డీకి రుణాలు ఇప్పిస్తామని అన్నారు. వ్యవసాయాన్ని కావాల్సిన పనిముట్లు, ఎరువులును మొదలగు పరికరాలను ఇప్పించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. రైతు ఆత్మహత్యలు లేకుండా చేయటం మా లక్ష్యమని అన్నారు. ఉచిత విద్య చాలామందికి ఇప్పుడున్న ప్రభుత్వం అందించలేక పోయిందని, ప్రతి విద్యార్థికి ఉచిత విద్యను అందిస్తామని అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేస్తామని, అదే విధంగా ఉచిత వైద్యం ప్రతి ఒక్కరికి ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్ళవలసిన అవసరం లేకుండా ఉన్న ప్రభుత్వ హాస్పటల్స్ ను కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా తీసుకొస్తామని అన్నారు. సీఎం నుండి కామన్ మ్యాన్ వరకు ఉచిత వైద్య పరీక్షలు , మందులు కూడా అందిస్తామని, ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు చేయని విధముగా మన బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# బాపట్లలో సినీ పరిశ్రమ నిర్మిస్తాం - కోనా వెంకట్



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ప్రముఖ సినీ నిర్మాత,రచయిత కోనా వెంకట్ గురువారం కోనా ఛాంబర్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బాపట్ల పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు.నేను సినిమా రంగానికి చెందిన వ్యక్తిని కనుక ముందుగా మా సినిమా గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమాను బాగా ఆదరించి విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్వరలో బాపట్లలో సినిమా స్టూడియో ఏర్పాటు చేయబోతున్నానని తెలిపారు.దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు రాబోతున్నాయని అన్నారు.నేను కట్టబోయే స్టూడియోను వైజాగ్ లో ఏర్పాటు చేయమని అక్కడి ఎంపీ అడిగినారని, కానీ నా జన్మభూమి బాపట్లలోనే స్టూడియో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నానని అన్నారు.గత 25 ఏళ్లుగా మా కుటుంబాన్ని ఆదరించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవాలనేది నా కోరిక అని అన్నారు.నా బాపట్ల ప్రజలకు ఎంత మేలు చేసినా అది తక్కువే అవుతుందని తెలిపారు.నా ఆధార్ కార్డు ,రేషన్ కార్డు రెండు బాపట్లలోనే వున్నాను. బాపట్లకు,ఇక్కడి ప్రజలకు నాకు చేతనైన సహాయం చేస్తున్నాను.నియోజక వర్గంలో ఏమి జరిగిన అది మంచి అనుకుంటే ఖచ్చితంగా చెబుతానని,చెడు అనిపించినా చెబుతానని అన్నారు. పార్లమెంట్ నియోజక వర్గము లను జిల్లాలు చేయాలని జగన్మోహన్ రెడ్డికి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని అన్నారు.గతంలో కంటే బాపట్ల ఎంతగానో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇప్పుడు బాపట్లను చూస్తుంటేబాపట్ల రోడ్లు హైదరాబాద్ లో జూబ్లీ హిల్స్,బంజారాహిల్స్ రోడ్లు లా ఉన్నాయని అన్నారు.అందుకే ఏ పి నీడ్స్ జగన్ అగైన్ అని కోరుకుంటున్నానని, నేనే కాదు ప్రతి పేదవాడు కోరుకుంటున్నాడని అన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన చేస్తున్నారని వాటిలో భాగమేసచివాలయములు,రైతు భరోసా కేంద్రాలను,హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశారని అన్నారు.సచివాలయ వ్యవస్థ, వాలేంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రజలకు మేలు జరుగు తుందని,ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి అవసరం ఎంత అయిన ఉందని అన్నారు.అంతే కాకుండాబాపట్లకు మెడికల్ కాలేజి వచ్చిందని అన్నారు. నియోజక వర్గంలో మా బాబాయ్ ఎమ్మెల్యే గా ఉన్న నేను ఏ రోజు జగన్మోహన్ రెడ్డిని కలవలేదని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఒకసారి ఫస్ట్ క్లాస్ మార్కులతో పాస్ అయి పరిపాలన చేశారని,మరలా పరీక్షలకు కూర్చున్నారని వారిని మరలా ఫస్ట్ క్లాస్ మార్కులతో పాస్ చేయాలని కోరారు.

# గంగుల వారి చెరువు పల్లె లో తెలుగుదేశం ఇంటింటా ఎన్నికల ప్రచారం





ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండలంలోని గంగుల వారి చెరువు పల్లె లో టిడిపి జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే పథకాలను వివరిస్తూ ఉదయగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ ని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు –

# తెలుగుదేశం పార్టీలోకి కొమ్మి బ్రదర్స్..





## చేజెర్ల మండలం నుండి వైఎస్ఆర్సీపీ నుంచి టిడిపి లోకి భారీ చేరికలు

చేజర్ల. (వాస్తవ తెలంగాణ ప్రతినిది)నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడు నివాసంలో వారి తమ్ముళ్లు కొమ్మి రమేష్ నాయుడు , కొమ్మి సిద్దుల నాయుడు , కొమ్మి ప్రసాద్ నాయుడు మరియు కొమ్మి వెంకటేశ్వర్లు నాయుడు వైఎస్ఆర్సీపీని వీడి నేడు తెలుగుదేశం పార్టీ లో చేరారు.వీరి అందరితో పాటు చేజెర్ల మండలానికి చెందిన అన్ని గ్రామల నుంచి సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు నేడు టిడిపి లో చేరారు.వీరందరికీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ , ఆత్మకూరు నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి , తాళ్లూరి గిరి నాయుడు , కొమ్మి లక్ష్మయ్య నాయుడు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , రూప్ కుమార్ యాదవ్ ఇతర పెద్దలు పాల్గొన్నారు.

# నరేంద్ర వర్మ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం

## మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంకీర్ణ కూటమి పార్టీల నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగు దేశం,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ ఎన్నికలు జరగకుండా అడ్డుపడి, మున్సిపల్ కమిషనర్ ద్వారా ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటూ, బిల్డింగ్ ప్లాన్లు, ప్రొసీడింగ్స్ విషయంలోను ఎమ్మెల్యే కోనరఘుపతి అనేక అవకతవకలకు పాల్పడిన విషయం బాపట్ల ప్రజానీకానికి తెలుసన్నారు. ఎమ్మెల్యేగా బాపట్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందకుండా అడ్డు పడ్డారని నరేంద్ర వర్మ విమర్శించారు. గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రజలను దూరం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రజలకు గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని దూరం చేసి ఈ వైసీపి ప్రభుత్వం పేదల పొట్టకొడుతోందని మండిపడ్డారు.యథాతథంగా మున్సిపల్ ఎన్నికలను జరిపించి అభివృద్ధి చేస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ విషయంలో గత తొమ్మిది దఫాలుగా చైర్మన్ పదవిని కాపులకు కేటాయించడం జరిగిందని ఆ సాంప్రదాయాన్ని తెలుగుదేశం కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తాగు నీరు, సాగు నీరు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల్ని నివారించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఎమ్మెల్సీగా అన్నం సతీష్ తన పదవీకాలంలో ప్రజలకు తాగునీరు, సాగు నీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని నరేంద్ర వర్మ కొనియాడారు. స్థానిక ప్రజల, నాయకుల అభిప్రాయ సేకరణతోనే వారికి అనుగుణమైన విలీన ప్రక్రియపై తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని విలీన గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ, జనసేన, టీడీపీల కలయికతో బాపట్ల నియోజకవర్గం నుండి కోనరఘుపతిని గౌరవంగా ఇంటికి సాగనంపుతామన్నారు. అన్నం సతీష్ ప్రభాకర్ అనే నాకు, వేగేశన నరేంద్ర వర్మకి మధ్య ఎలాంటి గ్యాప్ లేదన్నారు, పాతికేళ్లుగా మేమిద్దరూ మంచి మిత్రులం, పదిహేనేళ్లుగా వ్యాపార భాగస్వాములుగా కలిసి పని చేశామన్నారు. జనంలో వచ్చే అపోహలను, నరేంద్ర వర్మని గెలిపించి ఫుల్ స్టాఫ్ పెడతాన్నారు. నేను రెండు సార్లు బాపట్ల తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సంగతిని గుర్తు చేస్తూ మూడోసారి తన మిత్రుడు వేగేశన నరేంద్ర వర్మ ని ఎమ్మెల్యేగా గెలిపించి తనకు గొప్ప బహుమతిగా ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. రైతులకు సాగు నీరు విషయంలో తన సొంతపార్టీకి చెందిన నీటి పారుదల శాఖామంత్రిని ఘెరావ్ చేసి రైతుల పక్షపాతిగా రైతుల పక్షాన నిలిచిన సందర్భాన్ని ఆయన మరోసారి గుర్తుచేశారు. ప్రజా ప్రతినిధులందరూ ప్రజల పక్షాన నిలబడాలన్నారు. నరేంద్ర వర్మ మంచి మనసున్న వ్యక్తే కాదు, మంచి వ్యక్తిత్వం గల సమాజసేవకుడని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మూడు పార్టీల, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని గెలిపించాలన్నారు. రానున్నది సంకీర్ణ ప్రభుత్వమే గెలించేంతవరకే కాదు, గెలిచాక కూడా మూడు పార్టీలు ఉమ్మడి గా పనిచేస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశానికి చాలా బలమైన క్యాడర్ ఉందని కార్యకర్తలందరూ కలిసి పనిచేద్దామని తన పాత సైన్యాన్ని కోరారు. గడచిన నాలుగు సార్వత్రిక ఎన్నికల్లో రెండు సార్లు కాంగ్రెస్, రెండు సార్లు వైసీపి బాపట్ల అసెంబ్లీ స్థానాన్ని కైవశం చేసుకుందని వరుసగా ఒకే పార్టీకి అధికారం ఇస్తే నియంతృత్వ పాలనకు దారితీస్తుందన్నారు, ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్ డి ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మని గెలిపించుకోవాలన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వ పాలనను, వైసీపి పాలనలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని ప్రజలకు సూచించారు. బాపట్ల రాజకీయ చరిత్రను తిరగరాసే అవకాశం వచ్చిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. తాగు నీరు విషయంలో విపరీతమైన నీటి ఎద్దడి ఉందని ఈ ప్రభుత్వం బాపట్ల మున్సిపాలిటీలో మూడురోజులకొక సారి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి లో ఉండన్నారు.వైసీపీ పాలనలోని లోపాలను ఈ సందర్భంగా ఎత్తి చూపారు, సాగు నీటి విషయంలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతుంటే? ప్రత్యామ్నాయాలైన చేపలు చెరువులు, ఇసుక అమ్ముకోవడాలు లాంటి విషయాలపై దృష్టి సారించమని రైతులకు వైసీపి ప్రజాప్రతినిధులు సలహాలివ్వడం అనేది రైతుల పట్ల చిన్న చూపు చూడటమే అని మండి పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తే, స్థానిక సమస్యలు కౌన్సిలర్లు, వార్డు మెంబర్ల ద్వారా చైర్మన్ దృష్టికి, ఎమ్మెల్యే దృష్టికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కారణమవుతుందన్నారు. అలా కాకుండా వైసీపి ఎన్నికలు జరగకుండా కోర్టులో తమ వారితోనే కేసులు వేయించి ఎన్నికలను జరగకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారని విమర్శించారు. జనసేన పార్టీ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ ఎన్డిఏ కూటమి నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ విజయము కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ,టీడీపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, మూడు పార్టీల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్ అందుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి




ఉప్పల్ – వాస్తవ తెలంగాణ : ఈరోజు హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి కి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బిఫారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పి వివేకానంద్ , ఎమ్మెల్సీ లు యెగ్గె మల్లేశం , బొగ్గారపు దయానంద్ , ఎన్నికల ఇంచార్జ్ లు నందికంటి శ్రీధర్ , జహంగీర్ పాషా, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరిక.



సీతారామపురం ఏప్రిల్ 18 వాస్తవ తెలంగాణ ప్రతినిధిసీతారామపురం పంచాయతీలో 40 సంవత్సరాల నుండి టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న 15 ముస్లిం కుటుంబాలు గురువారం ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు, సీతారామపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల ఆధ్వర్యంలో సీతారామపురం మండల వైఎస్ఆర్సిపి ఎన్నికల ఇంచార్జ్ హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి వారికి పూర్తి అండగా ఉంటుందని తెలిపారు.



## రామగుండం అగ్నిగుండము గా మారింది.మాజీ సింగరేణి కార్మికుడు రోడ్డుపై కోడి గుడ్డుతో ఆమ్లెట్ వేసి, జాగ్రత్త అని హెచ్చరించారు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండంలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున మాజీ సింగరేణి కార్మికుడు బంగారు కనకరాజు ప్రధాన చౌరస్తాలో రోడ్డుపై కోడి గుడ్డుతో ఆమ్లెట్ వేయడం జరిగింది రామగుండం అగ్నిగుండంగా ఉన్నందున ఈరోజు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున రోడ్డుపై ఆమ్లెట్ వేయడం జరిగిందని ఎండ యొక్క తీవ్రతను తెలియజేయుటకు బంగారు కనకరాజు ఆమ్లెట్ వేసి ప్రజలను మరియు సింగరేణి కార్మికులను అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

## పెద్దపల్లి జిల్లా,రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం




రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)గురువారం రోజు స్థానిక విఠల్ నగర్ క్లబ్ ఆటో స్టాండ్ వద్ద రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత వలన ఎండ తీవ్రత చాలా పెరుగుతున్నందున ప్రజల దాహం తీర్చేందుకు విటల్ నగర్ క్లబ్ ఆటో స్టాండ్ వద్ద ఆర్కే గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిత్యం రద్దీ గా ఈ దారిలో ప్రజల దాహార్తి కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు.ఈ కార్యక్రమంలో దండే మహేందర్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పార్వతి గట్టయ్య, సెక్రటరీ కొత్త గొల్ల శ్రీనివాస్,మాజీ అధ్యక్షులు సూరం మోహన్,నస్పూరి శంకరయ్య, గుడి కందుల రవి,తాని నరేష్, పంబాల మల్లేష్ ,కటుకు వినయ్ మరియు విఠల్ నగర్ బస్తి పెద్ద మనుషులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ మహిళ మోర్చా ఇంచార్జి గా సోమారపు లావణ్య నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)గురువారం రోజు పెద్దపెల్లి పార్లమెంట్ మహిళా మోర్చా ఇంచార్జి గా గోదావరిఖనికి చెందిన సోమారపు లావణ్య నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ నా పై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి కి, మహిళ మోర్చా రాష్ట్ర అద్యేక్షురాలు శిల్పా రెడ్డి కి, దుగ్యాల ప్రదీప్ కుమార్ కి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జిల్లా చందుపట్ల సునీల్ రెడ్డి కి మరియు ఇతర స్థానిక రాష్ట్ర నాయకులకి కృతజ్ఞతాభివందనములు బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ విజయానికి సాయశక్తుల కృషి చేస్తానని కృషిచేస్తాను అని నా హృదయపూర్వకముగా,కోరుతున్నాను.

## ఎన్టీ టీ పీ సీ తెలంగాణ ప్లాంట్ కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి, పనేండు గంటలు పని చేయించుకుంటున్న కంపెనీల పైచర్య తీసుకోవాలి,లక్షలాధిరూపాయలు కార్మికుల దగ్గర వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేయాలి గుజ్జుసత్యనారాయణరెడ్డి.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)గురువారం నాడు స్థానిక ఎన్టిపిసి కార్యాలయంలో ఐఎఫ్టియు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గుజ్జులసత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్ టి పి సి లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదు. 12 గంటలు పని చేయించుకుంటున్న పరిస్థితి ఉంది తక్కువ జీతాలతో పనిచేస్తున్న కార్మికుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు కార్మికుల వద్ద పనుల కోసం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ల పరుమ రద్దు చేయాలి అవినీతిపైన కార్మికులను కార్మికులతో పోరాట నిర్వహించాలి అని అన్నారు,సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రతినెల సమయానికి జీతాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎండాకాలంలో మౌలిక సదుపాయాలు కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుతున్నాం,తెలంగాణ ప్రాజెక్టులో టెండర్ పూర్తయిన కార్మికులకు మాత్రము పాత కార్మికులను పెట్టుకోవాలని కొత్త వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకొని పెట్టుకునే పరిస్థితి ఉందని దీనిపైన ఇఫ్ట్ ఆధ్వర్యంలో కార్మిక పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు.ఎన్ టి పి సి యాజమాన్యం మరియు లేబర్ ఆఫీసర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్మికులకు జరుగుతున్న అన్యాయం పైన విచారణ జరిపించి తగిన న్యాయం చేసే అంతవరకు కార్మికుల పక్షాన పోరాడుతామని వారు తెలిపారు.అయినా కనీస వేతనాలు సమయానికి ఇవ్వాలని అన్ని కంపెనీలు కనీస వేతనాల జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.డబ్బులు తీసుకుంటున్న కాంట్రాక్టర్లు తక్షణమే ఆపివేయాలని, పాత కార్మికులను తీసివేసి కొత్త కార్మికులను కేవలం డబ్బుల కోసం పెట్టుకుంటున్నారు.కొత్త కాంట్రాక్టర్లు పాత కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు వీరి విధానం మార్చుకోకపోతే వాళ్ళ టెండర్ రద్దయ్య వరకు పోరాడుతామని తెలిపారు ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆడేపు శంకర్ గుమ్మడి వెంకన్న, గూడూరు వైకుంఠం, మార్త రాములు,గొల్లపల్లి చంద్రన్న, టి.శంకర్ రాయమల్లు లచ్చయ్య భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామలింగేశ్వర స్వామి మందిరం



### నంది కంది గ్రామంలో అంగరంగా వైభవంగా సీతారాముల కళ్యాణం మరియు పట్టాభిషేకం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట మండల%శీ% నందికుంది గ్రామంలో 10 .11 వ శతాబ్దం కళ్యాణి చాళుక్యుల కాలం నాటి అతిపూర్వతమైన మందిరం లింగేశ్వర స్వామి వార్షికోత్సవ యుక్త కల్యాణోత్సవ ఆహ్వానము సప్తశ్రీ చంద్రమాన క్రోధినామ సంవత్సర చైత్ర శు"నవమి బుధవారం తేదీ 17 నాలుగో నెల 2024 నుండి చైత్ర శుద్ధ దశమి గురువారం తేదీ 18 నాలుగో నెల 2024 వరకు వార్షికోత్సవ యుక్త కళ్యాణోత్సవము జరుపబడును ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం సమయనుసారము భజన హరికథ భగవద్గీత పారాయణం జరుగును గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకెళ్తున్న సింహం గుర్తు అభ్యర్థి గుర్రపు మచ్చెందర్






వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్:జహీరాబాద్ పార్లమెంట్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మచ్చెందర్ ప్రచారంలో దూసుకెళుతున్నారు.గురువారం నిజాంపేట్,మునిగేపల్లి,జమ్మికుంట విలేజ్, లో పాటు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి సింగం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఒక అవకాశం ఇచ్చి చూడండి జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

# మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకే పట్టం కడుతామంటున్న గిరిజనులు.



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ శంకర్ తండాలో భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మద్దతుగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మన దేశానికి రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం జరిగిందని, అలాగే సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయంను కట్టించి గిరిజనుల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈసారి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేసి రఘునందన్ రావుని గెలిపిస్తామని గిరిజనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజు నాయక్, శంకర్ నాయక్, నవీన్ నాయక్, శంకర్, భీమా, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దామోదరతో భేటి అయిన పిఎంఆర్

సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా .సదాశివపేట ఇటీవల బీజేపీని వీడి కాంగ్రెస్ లో చేరిన పులిమామిడి రాజు సంగారెడ్డి లోని మంత్రి దామోదర్ రాజనర్సింహ నివాసంలో మంత్రి దామోదర్ తో భేటీ అయ్యి శాలువాతో సత్కరించారు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తాన పులిమామిరాజు తెలిపారు

## సంగారెడ్డి కంకర్ రోడ్డుపై ప్రయాణానికి ఇబ్బంది.



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ భవన్ నుండి రాజంపేట చౌరస్తా వరకు కంకర్ రోడ్డుతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు గురువారం తెలిపారు. రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరైన అధికారులు పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పనులు చేయాలని కోరుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఎలక్షన్ రాగానే నేను చేపిస్తాను నేను చేపిస్తాను అనేక పార్టీలు చెబుతుంటాయి కానీ ఎవరు చేపించింది ఏమీ లేదు. అందుకని అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## పాలకులారా: రాముడి గుణగణాలు అందిపుచ్చుకోండి



సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :తరతరాలుగా మాట్లాడుకుంటున్న రామరాజ్యం సహకారం కావడం లేదు. రాముడి గుణాలు మన పాలకుల్లో లేవు. ఆ రాముడు శత్రువుని సైతం గౌరవించేవాడు కానీ మన పాలకులు, పత్యార్థులను బూతులు తిట్టేందుకు పోటుపడుతున్నారు. మరి మన లీడర్లు సౌలభ్యం కోసం గొడవలు, ఇన్సాత్మక వాతావరణం సృష్టిస్తున్నారు. ఆ రాముడు మాటకు కట్టుబడే వాడు కానీ నేటి నేతలు మాట మార్చడంలో ముందుంటున్నారు. నేటి పాలకుల మాటలను వినడానికి ప్రతి ఊర్లో ప్రతి పట్టణంలో సిగ్గుపడుతున్నారు ప్రజలు. పాలకురారా రామరాజ్యమని విర్రవీగుతున్నారు రాముని లోని ఒక్క గుణం మాత్రం మీలో ఏమాత్రం ఉందో చెప్పుకోండి చూద్దాం. డబ్బులు ఉన్నాయని విర్రవీగడం కాదు ప్రజల్లోకి వెళ్ళండి ప్రజల సమస్యలు తెలుసుకోండి ఒక్క ఎమ్మెల్యేలకు ఎన్ని మండలాలు ఉంటాయి ఎన్ని ఊర్లో ఉంటాయి 365 రోజుల్లో ఏ ఊరు తిరుగుతారు ఏ మండలం తిరుగుతారు అవగాహన లేని తిరుగుడు ఎందుకు. సరిగ్గా దృష్టి పెట్టి ఉన్న పండులో ఏ ఊరికి ఎలా చేయాలి? ఏ ఊరికి ఎలా రోడ్డు వేయించాలి అనే దృష్టి పెట్టి ప్రతి ఎమ్మెల్యే చేసే పని ప్రతి ఎంపిటిసి జడ్పిటిసి చేసే పని చేసినట్లయితే రామరాజ్యం ఎందుకు రాదు ఆలోచించండి ప్రజలారా. మన నాయకులు చేసే తప్పులు మనము ఏనాటికి చేయకూడదని రాముడు మీద ఒట్టేసి చెప్పినట్లయితే రామరాజ్యం అదే వస్తుంది

## సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరపున నామినేషన్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్టిగా తరపున ఆ పార్టీ నాయకులు జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు ప్రాంతంకి సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం నామినేషన్ తత్రాలను సమర్పించారు. కాంగ్రెస్ నాయకులు సాగర్ ఆధ్వర్యంలో ఒక సేటు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నామినేషన్ పత్రాలను ముందుగా అందించడం ద్వారా తప్పు ఒప్పులను సరి చేసుకోవడం తెలుస్తుందని ఆ పార్టీ కార్యకర్తలు తెలిపారు.

## శ్రీరామ్ మందిరంలో సీతారాముల కల్యాణోత్సవం.



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : శ్రీరామనవమి పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ మందిరంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. శ్రీ మాధవానంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి భక్తులకు తలంబ్రాలను పంపిణీ చేశారు అనంతరం భక్తులందరూ రాముని సన్నిధిలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అని ఆలపించి తలంబ్రాలను రాముని పై వేసి ఆశీర్వదించారు. భక్తులు ఆనందమైన పాటలతో భక్తుడొక్కడే రాముడు భక్తుడొక్కడే రాముడు అని మంచి ఆలోచన గల పాటలను తిలకించారు. ఈ రామాలయంలో గత 15 సంవత్సరాల నుండి జరుగుతున్న ప్రత్యేక పూజ కార్యక్రమాలకు వివిధ గ్రామాల నుంచి భక్తులు వస్తారని పేర్కొన్నారు.

## అంబేడ్కర్ పూలే సేవ సమితి జిల్లా అధ్యక్షుడిగా బైండ్ల క్రిష్ణ నియామకం



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఖేడ్ పట్టణం పరిధిలో గురువారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి రాష్ట్ర అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి చెందిన బెండ్ల క్రిష్ణ గత 3 సంవత్సరాలుగా సంవత్సరాలుగా అంబేడ్కర్ పూలే సేవ సమితి లో పిల్లల హక్కుల పైన మానవ హక్కుల పరిరక్షణ ,అవినీతి నిర్మూలన,మహిళ హక్కుల పరిరక్షణ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేసిన అనుభవ విధంగా అంబేడ్కర్ పూలే సేవా సమితిలో పనిచేసిన అనుభవం ఉండటంతో సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బైండ్ల క్రిష్ణ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. నియమిస్తూ ఈ రోజు పత్రిక ప్రకటనలు తెలిపిన ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ, విద్యా, వైద్య, ఆరోగ్య, న్యాయ, రెవెన్యూ, సమాచార హక్కు చట్టం, వినియోగదారులకు చట్టం, బాల బాలికల సంరక్షణ,మహిళ హక్కుల పరిరక్షణ,మానవ హక్కుల పరిరక్షణ చట్టాలు, విద్య హక్కు చట్టం, అంశాల పట్ల విద్యార్థులకు ప్రజలకు వారి హక్కుల పై అవగాహన కల్పించి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి గా నియమితులైన భైండ్లా క్రిష్ణ మాట్లాడుతూ, నాకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ కు రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న- బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలం తాటిపల్లి గ్రామంలోని శ్రీరామ మందిరంలో భక్త బృంద కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సతీమణి జ్యోతి, రిటైర్డ్ నేవీ ఆఫీసర్ కమలాపురం హరిశంకర్ గౌడ్ సతీమణి ఉమారాణి మరియు భక్త బృందం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో సాంప్రదాయ బద్ధంగా శ్రీరాముని వేడుకలను తాటిపల్లి శ్రీరామ మందిరం దేవాలయ కమిటీ భక్తులు సంస్కృతి బద్ధంగా, భక్తిశ్రద్ధలతో ,యజ్ఞ యగాలతో శ్రీరాముడి కళ్యాణాన్ని నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇలాంటి వేడుకలను భక్తులందరితో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని నెలకొల్పిందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీరాముడు అంటే రామరాజ్యం , శ్రీరాముడి పరిపాలన, రామాయణం అందరికీ గుర్తొస్తుందని తెలియజేస్తూ తద్వారా రామరాజ్యం పరిపాలన విధానాన్ని నేర్పుతోందని, మరియు రామాయణం జీవన విధానాన్ని నేర్పుతుందని యావత్ భారత దేశ ప్రజలందరూ గుర్తించదగ్గ విషయమని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తాటిపల్లి శ్రీరామ మందిరం భక్త బృందం ముఖ్య కమిటీ సభ్యులు మరియు శ్రీరాముని కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :కామారెడ్డి నియోజకవర్గం లింగం పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారా గౌడ్ గారి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శలు ఆశీర్వాదాలు

కూసుమంచి వాస్తవ తెలంగాణ: పరామర్శలు – ఆశీర్వాదాలు ఖమ్మం: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం సమీప మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోటీలను తిలకించారు. ఖమ్మం నగరంలోని గుర్రం జగన్మోహన్ ఫంక్షన్ హాల్, మరిపెడ బంగ్లాలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్లో ఇటీవల మృతి చెందిన వనపెంటి నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.



# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పక్షాన మొదటి నామినేషన్ సెట్ దాఖలు.



**మెదక్ ఎన్నికల అధికారికి నామినేషన్ సెట్ మొదట మెదక్ పట్టణంలోని దత్తాత్రేయుని దేవాలయంలో పూజల అనంతరం**

మెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్ మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్.పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారి పక్షాన మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఆయన తరుపున మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ అధ్వర్యంలో ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు అందచేసారు. ఈ మేరకు మైనంపల్లి రోహిత్ నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ చంద్ర పాల్ తో కలిసి మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు ప్రక్రియను పూర్తి చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న గుర్రపు మచ్చెందర్



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరం పేట్ మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గుర్రపు మచ్చెందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, శ్రీను, అభి పవర్, రవి ముదిరాజ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జంటను ఆశీర్వదించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో తుర్కపల్లి గ్రామానికి చెందిన శ్రీ గోవిందు బాలమని –పెద్ద సాయిలు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు పండరీ రెడ్డి మరియు దత్తు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిగా గెలిపిస్తే నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తా




**ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ నామినేషన్**

మెదక్,వాస్తవ తెలంగాణ న్యూస్:తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఆయన మాట్లాడుతూ...జిల్లాలో తొలి నామినేషన్ వెయ్యడం సంతోషంగా ఉందని, ప్రజలు నిజాయితీగా ఓటు వేసి నన్ను గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే నిస్వార్ధంగా సేవ చేస్తానని ఆయన అన్నారు. మూడు ప్రధాన పార్టీల నాయకులను నమ్మొద్దని వారు సమాజాన్ని దోచుకునే దొంగలని మండి పడ్డారు. ప్రజలు ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచి దొంగలని,సమాజ ద్రోహులను గెలిపించొద్దని వారు సమాజానికి పట్టిన చీడ పురుగులని విమర్శించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి అభ్యర్థి సందీప్ పాటిల్ పార్టీ జిల్లా నాయకులు సంతోష్ పాటిల్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

# రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యములో చలివేంద్రం ఏర్పాటు



ఆర్మూర్ ఏప్రిల్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ : రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణములోని మామిడిపల్లి చౌరస్తా సమీపములో గల ఖాందేష్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం కేంద్రాన్నీ గురువారం రోజున రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాందేష్ మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడము కోసం తమ వంతు కృషి చేయాలనే సదుద్దేశ్యముతో రక్ష స్వచ్ఛంధ సంస్థ సభ్యులము అందరం కలిసి ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో రక్ష సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి, కార్యనిర్వాహక కార్యదర్సులు డా.బేతు గంగాధర్, తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, సంయుక్త కార్యదర్శి మీరా శ్రావణ్ మక్కల సాయినాథ్, భాండారి నరేష్ , షాహీద్, నరేందర్, సురేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

# గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ని ఆహ్వానం పలికిన బీజేపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి



పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థికి ప్రచార నిమిత్తం విచ్చేసిన గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ని శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా దుండిగల్ లో ఆహ్వానం పలికిన సంగారెడ్డి జిల్లా భారతి జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములు కళ్యాణ తలంబ్రాలు బుక్ చేసుకున్న ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి



**ఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో గురువారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య ఆదేశాల మేరకు శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగిన సీతారాములు కళ్యాణంలో ఉపయోగించిన తలంబ్రాల కోసం ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మరియు ఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి మరియు సిబ్బంది ఖేడ్ ఆర్టీసీ లో బుక్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు వారికి రశీదు అందజేశారు. మిగుత వివరాల కోసం 9441071134 లేదా 7382830800 నంబర్లకు సంప్రదించగలరని అని ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు పేర్కొన్నారు.

# యదేచ్ఛగా మట్టి దంద అనుమతులు లేకుండా

**రాత్రిపూట మట్టి తరలింపు పట్టించుకోని అధికారులు..**



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండల పరిధిలో బుధవారం అర్ధరాత్రి నుంచి కొన్ని రోజులుగా గుట్టు చప్పుడు కాకుండా తిప్పర్ల ద్వారా మట్టి, మొరం అక్రమంగా తరలిస్తున్న 3 మట్టి టిప్పర్లను సీజ్ చేసినట్టు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు , మనోహరాబాద్ మండల కేంద్రంలో అక్రమంగా ఎవరైనా మట్టి తరలిస్తున్నట్టు తెలిస్తే వారిపై చట్టపరమైన కేసు నమోదు చేస్తామని తెలిపారు , మండలానికి చెందిన పలువురు మాట్లాడుతు ఈ మట్టి మాఫీయ వల్ల పంట పొలాలు సేద్యానికి పనికిరాకుండా పోతున్నయి, రోడ్లు సైతం గుంతలుగా మారుతున్నాయి, అయినా మట్టి రాత్రిపూట అక్రమంగా తరలిస్తున్న పట్టించుకున్న వారే లేరు, ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేపడుతున్నారు, కట్టడి చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు, పక్కల మండల కేంద్రంలోని పలు గ్రామాల నుంచి పట్టపగలే టిప్పర్ ల ద్వారా మట్టిని తలలిస్తున్నారని హలో అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేదని సంబంధిత అధికారుల అండదండలతో ఈ వ్యవహారం సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి , ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మట్టి మాఫియాకు చెక్ పెట్టి ప్రభుత్వ ధనాన్ని వృధా కాకుండా చూడాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరికలు



ఆర్మూర్ ఏప్రిల్ 18 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు రవి ఆధ్వర్యంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ పెంబర్తి నరేష్ మాజీ ఎంపిటిసి బక మల్కన మాజీ ఉపసర్పంచ్ ఉమ్మేడనరసయ్య ఉమ్మెడపెద్ద నరసయ్య మరియు మల్కన టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంకరిసంతోష్ సింగిరెడ్డి సాయిల్ చింతకుంట గంగాధర్ టిఆర్ఎస్ పార్టీని వీడి ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మరియు మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ రెడ్డి మరియు మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యాళ్ల సాయరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోచన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎంపీపీ పస్కా నరసయ్య ఆర్మూర్ మండల అధ్యక్షులుచిన్నారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సపల్లి జీవన్ మరియు మండల కార్యదర్శులు మండల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇమాంపూర్ గ్రామ రోడ్డుపై పారుతున్న మురుగునీరు పట్టించుకోని ప్రత్యేక అధికారులు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండల పరిధిలోని ఈమంపూర్ గ్రామ రోడ్డుపై పారుతున్న మురుగునీరు , ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు వాహనదారులు , గత కొన్ని రోజులుగా ఇమా%శీ%పూర్ గ్రామ రోడ్డుపై డ్రైనేజీ పొంగి రహదారిపై మురుగునీరు పారుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు , మురుగునీరు రోడ్డుపై పారడంతో ఇండలోకి దుర్వాసన,వల్ల దోమలు ఈగలు ఎక్కువ అయ్యాయని , వాటివల్ల పిల్లలు, పెద్దలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు , రోడ్డుపై పారుతున్న మురుగునీరు సమస్యను గ్రామ ప్రత్యేక అధికారి చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు



# శ్రీరామ వసంత నవరాత్రోత్సవ ఆహ్వానము

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా : సదాశివపేట పట్టణండోలారోహణ కార్యక్రమం శ్రీరామ కళామందిర్ లో ఈరోజు సదాశివపేట గొల్లపల్లి అంజిరెడ్డి గారు కృష్ణపంతులుగారు రవి పంతులుగారు శ్రీను పంతులుగారు రమేష్ గారు మహిళా మాతృమూర్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో భక్తులు పెద్దలు పురా ప్రముఖులు తోట చంద్రశేఖర్ పటేల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

# ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షినిఆశీర్వదించి ఆదరించండి నియోజకవర్గాన్నిఅభివృద్ధి చేసి చూపిస్తా.



ఆలూరు ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం మరియు పార్లమెంట్ సభ్యులు బివై రామయ్య కు బుసినే విరుపాక్షి కి జె సి ఎస్ కన్వీనర్ తెర్నికల్ సురేందర్ రెడ్డికి, కురువ సంఘం నాయకురాలు శశికళ కి ఘన స్వాగతం పలికిన దేవనకొండ మండలంవైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు దేవనకొండ మండల కేంద్రంలో ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అంగరంగ వైభవంగా జనం నీరాజనం పడుతుంటే ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి దేవనకొండ మండలకేంద్రం లో టిడిపి పార్టీ నుండి జగనన్న నవరత్నాలు ఆకర్షితులై 50 కుటుంబాలు వైయస్సార్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్న విరుపాక్షి గ్రామాలలో పలురకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, విరుపాక్షి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, మీ ఇంటి బిడ్డగా భావించి నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరిన ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మరియు బివై రామయ్య పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని విన్నవించుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభం




## బీజేపీకి 150 సీట్లకు మించి రావు
## గూడూరును మహానగరంలా తీర్చిదిద్దుతాం

గూడూరు(వాస్తవ తెలంగాణ): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుతో బీజేపీ పతనం ప్రారంభమైందని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి 150 సీట్లు రావడం కూడా గగనమేనని మాజీ ఎంపీ, తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ అన్నారు. బుధవారం గూడూరులోని హాస్పిటల్ రోడ్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గూడూరు పట్టణాన్ని వైజాగ్, చెన్నైలకు ధీటుగా మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీజేపీ తన గొయ్యిని తానే తవ్వుకున్నట్లయిందన్నారు. బీజేపీయేతర పార్టీలన్నింటినీ లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోదీ కేసులు బనాయించడం, జైళ్లలో నిర్బందించడం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన కేజ్రీవాల్ ను సైతం అడ్డుగా ఉన్నాడని ఎన్నికల ముందు నిర్భంధించడం దారుణమన్నారు. ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికలలో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీజేపీకి దేశ వ్యాప్తంగా 150 ఎంపీ సీట్లు రావడం కూడా గగనమేనన్నారు. ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. రెండేళ్లలో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశం కూడా ఉందని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దేశంలోని ప్రతి పేద మహిళ ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తారన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ చేస్తారన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులకు ఏడాదికి రూ. 30 వేలు, పీజీ చదివే విద్యార్థులకు రూ. 40 వేలు అందిసస్తామన్నారు. దుగరాజపట్నం పోర్టును నిర్మిస్తామని, మన్నవరం బెల్ ఫ్యాక్టరీని సాధిస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదుకుని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి వేమయ్య, చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



పీర్జాదిగూడ - వాస్తవ తెలంగాణ : శ్రీరామ నవమి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలిని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని స్వాముల వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు.అనంతరం భారతీ సీమెంట్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం వితరణ కార్యక్రమం పాల్గొన్నారు.



# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :శ్రీరామనవమి సందర్భంగా ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ సతీష్ కుమార్ సంతోష్ రాందాస్ జీడి సంపత్ గౌడ్ కన్నా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా సీతారాముల కల్యాణం



ఎల్బీనగర్ ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్:శ్రీరామ నవమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం దేవాలయ చైర్మన్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి, ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సీతారాముల కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, భక్తులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్ ఏప్రిల్ 17 వాస్తవ తెలంగాణ న్యూస్ :శ్రీ రామనవమి సందర్బంగా ఆర్మూర్ సిద్దులగుట్టలో శ్రీరాముని ఆలయ ప్రాంగణంలో సీతరాములా కల్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రలు మరియు తలంబ్రాలను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి నిజామాబాద్ గ్రంథాలయ చైర్మెన్ మర చంద్రమోహన్, మాజి నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్లా సాయిరెడ్డి ,ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ , మున్సిపల్ మాజీ చైర్మన్లు సంజయ్ సింగ్ బబ్లు, పండిత్ పవన్ మరియు ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, వివిధ మండలాల అద్యక్షులు, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు, ఎంపిటిసి లు,మాజి సర్పంచ్ లు,సొసైటీ ఛైర్మన్లు,డైరెక్టర్లు, మాజి సొసైటీ ఛైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతేకాకుండా కోటర్మూర్ హనుమాన్ ఆలయం, మామిడిపల్లి హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలో పాల్గొన్నారు.ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,హిందూ బంధువులకు శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంలో ఆ శ్రీరాముడు పుట్టినరోజు అయిన శ్రీరామ నవమి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ గ్రామ గ్రామాన, వాడవాడల రామనామ స్మరణ చేస్తూ ప్రజలందరూ ఆనందంగా గడపాలని, ధర్మ స్వరూపుడైన ఆ రామయ్య చల్లని చూపులు మన అందరిపై ప్రసరించాలని... మళ్లీ ఆ రామరాజ్యం రావాలని కోరుకుంటూ, నాకు శ్రీరామునికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించే భాగ్యం కలిగించిన సిద్దులగుట్ట ఆలయ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.

# కన్నులపండగగా శ్రీరాముని కళ్యాణం మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో ప్రసిద్ధ దేవాలయాలలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇంతటి రమణీయంగా శ్రీ రాముని కళ్యాణం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు భక్తులు ప్రతిఒక్కరూ భక్తి మార్గంలో నడవడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ఇలా అందరూ కలిసిమెలిసి పండగను ప్రతీ ఏటా ఇలానే ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి , సబిత అనిల్ కిషోర్ , మీనా ఉపేందర్ రెడ్డి , జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, జీకే శ్రీదేవి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న,డోలి రమేష్, ఢిల్లీ,పరమేష్, లడ్డన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, అమినుద్దీన్, భాగ్యానందరావు, బాలకృష్ణ, సంతోష్ నాయుడు, సైలేందర్, గోలికార్, దినేష్, సత్తయ్య, చంద్రమౌళి, మారుతి ప్రసాద్, మురళి నాయుడు, సందీప్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, పేపర్ శ్రీను, అరుణ్, చందు, ఆదినారాయణ, సూర్య కుమారి, ఉషాశ్రీ, గాయత్రి, విజయ కుమారి,రాణి, పిట్టల శ్రీను, ఇబ్రహీం, వెంకటేష్ జంగా రాజు, బాబు, వెంకన్న, మహేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, పరంధామా, శ్రీనివాస్, సురేష్, నరేష్ నాయకులు కార్యకర్తలు నాయకులు కార్యకర్తకు, భక్తులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850